www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 219 | బుధవారం 10, ఏప్రిల్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



## కవిత సంచలన లేఖ విడుదల..

లిక్కర్ స్కామ్‌లో తనకు ఎలాంటి సంబంధం లేదని కవిత మరోసారి స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్న విధంగా తనకు ఎలాంటి ఆర్థిక పరమైన లాభం చేకూరలేదన్నారు. లిక్కర్ కేసులో తాను బాధితురాలినని, రెండేళ్ల నుంచి కేసు విచారణ ఎటూ తేలడం లేదన్నారు.

వార్త 2లో

## షడ్రుచుల కలయికే ఉగాది





వార్త 5లో

శ్రీ క్రోధినామ నామ తెలుగు ఉగాది పర్వదిన వేడుకలు మంగళవారం రవీంద్ర భారతిలో సంప్రదాయకంగా అత్యంత వైభవంగా ఘనంగా జరిగాయి. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర భాషా ,సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర పర్యాటక ,సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు పాల్గొని తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నవ వసంతం లో అందరికి మేలు జరగాలని, సుఖ సంతోషాలతో , ఆయురారోగ్యాలతో జీవించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకాంక్షించారు.



## పార్టీ పంచాంగం చెప్పిన జగ్గారెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీకి అవమానం తక్కువ, రాజ పూజ్యం ఎక్కువ అని కాంగ్రెస్ పార్టీ నేత జగ్గా రెడ్డి అన్నారు. మంగళవారం ఉగాది పర్వదినం నేపథ్యంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. పార్టీకి రాజ పూజ్యం 16 ఉంటే.. అవమానం 2 ఉందని చెప్పారు. తాను పీసీసీ అధ్యక్ష పదవి అడగడం కొత్తేమి కాదన్నారు. అయితే అవకాశం వచ్చిన ప్రతీ సారి తాను పీసీసీ పీఠం అడుగుతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. పీసీసీ పీఠం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తే ఒకే.. అయితే రెడ్లలో ఎవరికైనా ఆ అవకాశం ఇస్తే మాత్రం.. ఆ పోటో పడే వారి జాబితాలో తాను సైతం ఉంటానని ఈ సందర్భంగా ఆయన కుండ బద్దలు కొట్టారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కుటుంబానికి ఎల్లప్పుడు మంచి జరగాలని కోరుకుంటున్నానన్నారు. అయితే ఆ కుటుంబం అధికారం కోసం అడ్డదార్లు అయితే తొక్కలేదని ఆయన గుర్తు చేశారు. రాహుల్ గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబమని అభివర్ణించారు. ఇక బీజేపీపై ఈ సందర్భంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పదవుల కోసమే ఏర్పడ్డ పార్టీ అని చెప్పారు.

## విజిలెన్స్ డీజీ రాజీవ్ రతన్ కన్నుమూత



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సీనియర్ ఐపీఎస్ అధికారి రాజీవ్ రతన్ గుండె పోటుతో మంగళవారం కన్నుమూశారు. రాజీవ్ రతన్ ప్రస్తుతం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా కొన సాగుతున్నారు. ఉదయం ఛాతినొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఏఐజీ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. రజీవ్ రతన్ మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు. రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. గతంలో ఆయన కరీంనగర్ ఎస్పీగా పని చేశారు. అలాగే ఆపరేషన్ ఐజీగా, పోలీస్ హౌసింగ్ కార్పొరే షన్ చైర్మన్‌గా వివిధ హోదాల్లో పని చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## హైకోర్టులో సీఎం కేజ్రీవాల్‌కు చుక్కెదురు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ హైకోర్టులో కేజ్రీవాల్ కు చుక్కెదురైంది. కేజ్రీవాల్ అరెస్ట్ ను హైకోర్టు సమర్థించింది. తన అరెస్ట్, ట్రయల్ కోర్టు కస్టడీని సవాల్ చేస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ హైకోర్టును ఆశ్రయి ంచారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన కోర్టు.. చట్టం ముందు అం దరూ సమానమే అని పేర్కొంటూ కేజ్రీవాల్ పిటిషన్ ను కొట్టివేసింది. ఈ కేసులో కేజ్రీవాల్ ప్రస్తుతం తీహార్ జైల్లోని జ్యూడిషియల్ రిమా ండ్‌లో ఉన్న సంగతి తెలిసిందే.



## అమెరికాలో అదృశ్యమైన హైదరాబాద్ విద్యార్థి మృతి

వార్త 2లో

## సీఎం రేవంత్‌కు బీజేపీతో కాదు..

### కాంగ్రెస్‌తోనే ప్రమాదం: కిషన్ రెడ్డి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తనను పదవి నుండి తప్పించేందుకు కుట్ర జరుగుతోందంటూ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి కుట్ర వ్యాఖ్యలపై తాజాగా కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి స్పందించారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీతో ఎలాంటి అపాయం లేదని.. ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుంచే ప్రమాదం పొంచి ఉంటుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని మేం ఎలాంటి డిస్టబెన్స్ చేయమని స్పష్టం చేశారు. ఐదేళ్ల తర్వాత తెలంగాణలో బీజేపీ ప్రభుత్వమే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## కేబుల్ బ్రిడ్జ్ పై వాహనం నిలిపితే వేయి రూపాయల ఫైన్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ దుర్గం చెరువుపై నిర్మించిన కేబుల్ బ్రిడ్జ్ పై టూవీలర్స్ ను ఎక్కువ మంది పార్క్ చేస్తున్నారు. ఈ క్రమంలో ట్రాఫిక్ రద్దీ నెలకొంటోంది. బ్రిడ్జ్ పై ఆదివారం జరిగిన ప్రమాదంలో ఒకరు చనిపోయారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. ఇకపై బ్రిడ్జ్ పై వాహనాన్ని ఆపితే రూ.1000 జరిమానా విధిస్తామని పోలీసులు తెలిపారు. ప్రమాదాల నివారణకే ఈ జరిమానాలు అని స్పంష్టం చేశారు. బ్రిడ్స్ వరకు వచ్చి ఫొటోలు, సెల్ఫీలు తీసుకోవచ్చని బర్త్ డే కేక్ లు కట్ చేయడం కుదరదని స్పష్టం చేశారు. బ్రిడ్జ్ పై కేక్ కటింగ్స్ బ్యాన్ చేశామని అన్నారు. వాహనదారులు ఈ మార్పును గమనించాలని కోరారు.

## ఈ సంవత్సరం అందరికీ మంచి జరగాలి

### తెలుగు ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు : కేటీఆర్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ప్రపంచంలోని తెలుగు ప్రజలందరికీ శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ఉగాది వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయి. పండుగపూట రాజకీయాలు మాట్లాడకూడదు. ఈ సంవత్సరం అందరికీ మంచి జరగాలి. మతకల్లోలాలు లేకుండా ప్రజలందరూ శాంతియుతంగా ఉండాలి. వ్యవసాయం బాగుండాలి. వాతావరణ అనుకూల పరిస్థితులు రావాలని కేటీఆర్ ఆకాంక్షించారు.

## రాజీవ్ రతన్ మృతిపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

సీనియర్ ఐపీఎస్ అధికారి రాజీవ్ రతన్ మృతిపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్గ్రాంతి వ్యక్తం చేశారు. రాజీవ్ రతన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సుదీర్ఘ కాలంగా రాష్ట్రంలో పోలీసు విభాగానికి ఆయన అందించిన విశిష్టమైన సేవలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సమర్థవంతంగా పని చేసిన అధికారులను తెలంగాణ సమాజం మరిచిపోదన్నారు.



# కవిత సంచలన లేఖ విడుదల..

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

లిక్కర్ స్కామ్‌లో తనకు ఎలాంటి సంబంధం లేదని కవిత మరోసారి స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్న విధంగా తనకు ఎలాంటి ఆర్థిక పరమైన లాభం చేకూరలేదన్నారు. లిక్కర్ కేసులో తాను బాధితురాలినని, రెండేళ్ల నుంచి కేసు విచారణ ఎటూ తేలడం లేదన్నారు. ఈ మేరకు మంగళవారం నాడు ఎమ్మెల్సీ కవిత 4 పేజీల లేఖను మీడియాకు విడుదల చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టైన కవిత జ్యుడీషియల్ కస్టడీ ఇవాళ్టితో ముగిసింది. దీంతో ఆమెను రౌస్ అవెన్యూ కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టు ఆమెకు మరో 14 రోజుల రిమాండ్ విధించింది. కోర్టు నుంచి వెళ్తున్న సమయంలో మాట్లాడిన కవిత.. ఈ కేసుకు తనకు ఎలాంటి సం బంధం లేదని ఉద్ఘాటించారు. రాజకీయ కుట్రలో భాగంగా తనపై తప్పుడు కేసుల పెట్టారని ఆరోపించారు. విచారణ సందర్భంగా జడ్జి ముందు చెప్పాలనుకున్న అంశాలను పేపర్ మీద రాసుకొచ్చారు కవిత. జడ్జి ముందు తన వాదనలు వినిపించే అవకాశం రాకపోవడంతో.. ఆ లేఖను మీడియాకు విడుదల చేశారు.

# అమెరికాలో అదృశ్యమైన హైదరాబాద్ విద్యార్థి మృతి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అమెరికాలో భారతీయ విద్యార్థుల మరణాలు ఆగడం లేదు. కొన్ని వారాల క్రితం క్లేవ్ ల్యాండ్‌లో అదృశ్యమైన హైదరాబాద్ విద్యార్థి మహమ్మద్ అబ్దుల్ అర్ఫాత్(25) మృతి చెందాడు. ఈ విషయాన్ని న్యూయార్క్‌లోని భారత దౌత్య కార్యాల యం మంగళవారం ఎక్స్‌లో ప్రకటించింది. మేము గత కొంతకా లంగా వెతుకుతున్న మహమ్మద్ అబ్దుల్ అర్ఫాత్ ఓహైయోలోని క్లేవ్‌ల్యాండ్‌లో మృతి చెందాడు. అతడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసేందుకు స్థానిక పోలీసులతో మేం సంప్రదింపులు జరుపుతున్నాం. మృత దేహాన్ని తరలించడానికి సహాయం చేస్తాం అని పేర్కొంది. హైదరాబాద్‌కు చెందిన అబ్దుల్ గత నెల 7వ తేదీ నుంచి అదృశ్యమ య్యాడు. అతడు క్లేవ్‌ల్యాండ్ విశ్వవిద్యాలయంలో ఐటీ మాస్టర్స్ డిగ్రీ చేస్తున్నాడు. తమకు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు ఫోన్ కాల్ వచ్చిందని అతడి తండ్రి మహమ్మద్ సలీం వెల్లడించారు. వారు 1200 డాలర్లు డిమాండ్ చేస్తున్నారని, ఇవ్వని పక్షంలో తమ కుమారుడి కిడ్నీ విక్రయిస్తామని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. తాము అంగీకరించి, అబ్దుల్ వాళ్ల ఆధీనంలోనే ఉన్నట్లు ఆధారాలు చూపాలని అడిగామన్నారు. దీనికి కిడ్నాపర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి ఫోన్ పెట్టేశారని తెలిపారు. మళ్లీ కాల్ చేయలేదని సలీం పేర్కొన్నారు. కాకపోతే కిడ్నాపర్ మాట్లాడటానికి ముందు ఫోన్‌లో ఎవరిదో ఏడుపు వినిపించిందన్నారు. ఆ నంబర్‌ను అమెరికాలోని తమ బంధువులకు పంపి, క్లేవ్ ల్యాండ్ పోలీసులకు అందజేయాలని చెప్పినట్లు సలీం చెప్పారు. 2024 జనవరి నుంచి ఇప్పటి వరకు 11 మంది భారతీయ విద్యార్థులు అమెరికాలో ప్రాణాలు కోల్పోయారు.

# మా గ్రామంలోని కుక్కలపై చర్యలు ఏవి...?



**నంగునూరు, అక్షిత ప్రతినిది:**

నంగునూరు మండలంలోని నర్మెట్ట గ్రామంలో కుక్కల బెడద ఎక్కువ అయింది కుక్క కాటుతో మొన్నటికి మొన్న గోపాల్ రెడ్డి అనే వ్యక్తి మరణించారు. అయినా గ్రామంలోని అధికారులు, నాయకులు, ఆఫీసర్స్ పట్టింపు లేనట్టు వ్యవహరిస్తున్నారు. ప్రజాక్షేమం, గ్రామ క్షేమం వీరికి వర్తించదా? బడి పిల్లల ను కూడా కుక్కలు వెంబడిస్తున్నాయని చెప్తున్న పట్టించుకోరా చీకటి కాదు పట్టపగలే కుక్కలు మా పిల్లలను కరుస్తున్నాయని గ్రామంలోని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్ గ్రామ సెక్రెటరీ లు మమ్ములను మా పిల్లలను ఈ కుక్కల భారీ నుండి తప్పియ్యగలరని విజ్ఞప్తి తెలియజేస్తున్నారు.

# ఈద్గాలో ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ భార్గవ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని బంగారిగడ్డలోని పురాతన ఈద్గాలో రంజాన్ నమాజ్ ఏర్పాట్లను మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ పరిశీలించారు. ఈద్గా వద్ద మున్సిపల్ నిధులతో జరుగుతున్న పనులను పనులను, చేయబోయే పనులను భార్గవ్, మున్సిపల్ కౌన్సిలర్లు ఇలియాస్ ఖాన్, ఎం.ఎ.సలీంఖాద్రి, జమీయతే ఉల్మా మిర్యాలగూడ అధ్యక్షులు మౌలానా మొహమ్మద్ వలిఉల్లాతో కలిసి పరిశీలించారు. హై మాస్ట్ లైట్ల గ్రావెల్ పనులు త్వరగా పూర్తి చేయాలని మునిసిపల్ అధికారులను చైర్మన్ ఆదేశించారు. కార్యక్రమంలో ఈద్గా కమిటీ సభ్యులు మోయిజ్ వసీం, పహిముద్దీన్ మాజీ కౌన్సిలర్ జానీ, పర్వేస్ సమీర్ పనులను పరిశీలించి హైమాస్ లైట్లు గ్రావెల్ పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.



# నా వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చారు..

## లిక్కర్ కేసులో నేను బాధితురాలిని ఎమ్మెల్సీ కవిత



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

మనీలాండరింగ్ కేసులో అరెస్టు అయి తీహార్ జైల్లో జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నాలుగు పేజీల లేఖ విడుదల చేశారు. నేటితో జ్యుడిషియల్ కస్టడీ ముగియడంతో కవితను కోర్టులో హాజరుపరిచారు. మళ్లీ రెండు వారాల పాటు కవితకు జ్యుడిషియల్ కస్టడీ పొడిగించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడేందుకు జడ్జి అనుమతించలేదు. కోర్టులో మాట్లాడేందుకు జడ్జి అనుమతించకపోవడంతో ఎమ్మెల్సీ కవిత నాలుగు పేజీల లేఖను విడుదల చేశారు. లిక్కర్ కేసుతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నేను తప్పు చేశాననడానికి ఆధారాల్లేవు. రెండున్నరేళ్ల విచారణలో ఎలాంటి ఆధారాలు లభించలేదు. వేరే వ్యక్తుల స్టేట్‌మెంట్‌తో నన్ను అరెస్టు చేశారు. నేను ఎలాంటి ఆర్థిక లబ్ది పొందలేదు. ఈ వ్యవహారంలో నేను బాధితురాలిని. రెండేళ్ల నుంచి కేసు విచారణ ఎటు తేలడం లేదు. సీబీఐ, ఈడీ ఇన్వెస్టిగేషన్ కన్నా మీడియా విచారణ ఎక్కువగా జరుగుతుంది. వ్యక్తిగతంగా, రాజకీయంగా నా ప్రతిష్టను దిగజార్చారు. నా మొబైల్ నంబర్‌ను అన్ని ఛానల్స్‌లో వేసి, నా ప్రైవసీకి భంగం కలిగించారు అని కవిత పేర్కొన్నారు. ఈడీ, సీబీఐ అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పాను. ఇప్పటికే నాలుగు సార్లు విచారణకు హాజరయ్యాను. బ్యాంకు వివరాలతో పాటు ఇతర బిజినెస్ వివరాలను కూడా ఇచ్చాను. గత రెండున్నరేండ్ల నుంచి విచారణ పేరుతో మాససికంగా వేధింపులకు గురి చేస్తున్నారు. ఇవాళ ఈడీ, సీబీఐ కేసులను పరిశీలిస్తే.. ఒక 95 శాతం కేసులు ప్రతిపక్ష పార్టీలపైనే ఉన్నాయి. బీజేపీలో చేరిన వెంటనే కేసుల విచారణ ఆగిపోతుంది. పార్లమెంట్ సాక్షిగా విపక్ష నేతలను ఉద్దేశించి నోరు మూసుకోకపోతే ఈడీని పంపుతామని బీజేపీ నేతలన్నారు. ఇలా బీజేపీ నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ కేసులో విచారణకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నాను. నా కుమారుడి పరీక్షల దృష్ట్యా బెయిల్ ఇవ్వాలని మళ్లీ కోరుతున్నాను. ఎందుకంటే నా కుమారుడి బోర్డు ఎగ్జామ్స్‌పై ప్రతికూల ప్రభావం పడొద్దనే ఉద్దేశంతో, ఈ సమయంలో తనతో నేను ఉండాలి. కాబట్టి బెయిల్ ఇవ్వాలని కోరుతున్నానని కవిత లేఖలో పేర్కొన్నారు.

# విద్యార్థుల కృషితోనే కాంగ్రెస్ గెలుపు







## ఘనంగా ఎన్ఎస్ యుఐ 54 వ ఆవిర్భావ దినోత్సవం జెండాను ఆవిష్కరించిన బొంగర్ల వినోద్

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

ఎన్ఎస్ యుఐ 54 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం వేములపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ యుఐ రాష్ట్ర నాయకులు బొంగర్ల వినోద్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్ఎస్ యుఐ నాయకులు కార్యకర్తలు, ముఖ్యపాత్ర పోషించారని,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మరింత బలంగా పని చేసి 14 పార్లమెంట్ స్థానాలను గెలిపించేందుకు సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ జిల్లా వైస్ చైర్మన్ పుట్టల శ్రీను, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అమిరెడ్డి రాంరెడ్డి, మైనారిటీ మండల అధ్యక్షుడు షేక్ హాజి, ఎన్ఎస్ యుఐ నాయకులు పెదపంగ రాము, పగడాల వెంకన్న, పుట్టల సుధాకర్, పల్లె సైదులు, పగడాల శ్రీను, దైద శ్రీకాంత్, బన్నీ, పుట్టల సైదులు, దర్శనపు సైదులు, కృష్ణయ్య, చంద్రయ్య, సులేమాన్, కన్నయ్య, లాలమ్మ, రమణ, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులను కాపాడుకుందాం.



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో చెరువులను కాపాడుకుందాం చెరువుల పరిరక్షణ కమిటీ. మన ప్రాంత ప్రజల నీటి అవసరాలను తీర్చుకోవడానికి, భవిష్యత్తు తరాలు నీటి సమస్య లేకుండా జీవించాలంటే హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న చెరువులను కాపాడుకోవడం, పూడికతీత పనులను చెప్పటడం, ఇంకుడు గుంతలను విధిగా ఏర్పాటు చేసుకోవడం ముఖ్యమని వాటి ప్రాధాన్యతను ప్రజలు, ప్రభుత్వాలు గుర్తించే విధంగా కుత్బుల్లాపూర్ మండల చెరువుల పరిరక్షణ కమిటీ పనిచెయ్యాలని మంగళవారం షాపూర్ నగర్ లో జరిగిన సమావేశం సందర్భంగా కమిటీ నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా. మాట్లాడుతూ రానున్న రోజుల్లో కమిటీ ఆధ్వర్యంలో నీటి ఆవశ్యకత పై ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని, చెరువుల పరిరక్షణ కొరకు రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం,ప్రజల సహకారంతో పనిచేస్తామని తెలిపా రు. ఈ కార్యక్రమలలో మేధావులు యువకులు, ప్రజలు స్వచ్ఛందంగా కదలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు ఉమా మహేష్,రవీందర్ ముదిరాజ్, అశోక్ రెడ్డి, యాకయ్య, రాజు,హరినాథ్,ప్రవీణ్ లు హాజరయ్యారు..

# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన బీజేపీ నేత తుమ్మలపల్లి

**వేములపల్లి అక్షితప్రతినిధి:**

ఇటీవల వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన పెద్దమాం తిరుపతయ్య మృతి చెందాగా అంతకుముందే అతని భార్య పెదమాం రేణుక అనారోగ్యంతో చనిపోవడంతో మృతుల ఇద్దరు ఆడపిల్లలు పల్లవి,భార్గవి,కుటుంబ పెద్దలు చనిపోవడంతో నిస్సహాయ స్థితిలో ఉన్నారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ బీజేపీ పట్టణ అధ్యక్షులు తుమ్మలపల్లి హనుమంతరెడ్డి మంగళవారం మృతుల పెద్ద కుమార్తె పల్లవి పుట్టినరోజు కావడంతో తిరుపతయ్య కుటుంబ సభ్యులతో కలిసి పుట్టినరోజువేడుకనిర్వహించడం జరిగింది. అనంతరం రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. అంతేకాకుండా రెండవ కుమార్తె భార్గవి ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసేందుకు కేఎల్ఎన్ కళాశాలలో ఉచిత విద్య వసతి సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ నాయకులు పెదమాం వెంకన్న, పెదమాం భరత్, మేడి నవీన్ కుమార్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# నీటి సమస్య పరిష్కారానికి హెల్ప్ లైన్ సెంటర్

## మునిసిపల్ కమీషనర్ యూసుఫ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణ పరిధిలో నీటి సమస్యలు ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని స్థానిక మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసఫ్ ఒక ప్రకటనలో కోరారు. పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. నీటి సమస్య ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 9010164671కు ఫోన్ చేయాలని కోరారు. నీటి వృధా చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

గరిడేపల్లి మండల కేంద్రంలో హుజూర్నగర్ నియోజకవర్గం ఎంఎల్ఏ , గౌరవ తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల , పౌరసరఫరా శాఖ మాత్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి తాను చేపట్టిన అభివృద్ధి పనులకు తాను కార్యకర్తల పట్ల చూపుతున్న శ్రద్ధకు ఆకర్షితులై గరిడేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్ మాజీ పిఎ సిఎస్ చైర్మన్ బండ నర్సిరెడ్డి ల సమక్షంలో 30 కుటుంబాలు నకిరేకంటి సైదులు , పెండెం రాములు , జిట్టబోయిన సంతు మత్స్యశాఖ డైరెక్టర్ , నకరేకంటి రవి , ప్రధాని సైదులు , నారబోయిన నరసింహ , నల్లమేకల వీర సైదులు , గంధం పాపయ్య , కానుగు అనిల్ , కొలిపాక కోటయ్య , నంద్రు రాజారత్నం , పోరెడ్డి వెంకట్ రెడ్డి , ఉల్లెందుల అనిల్ , పెండెం చంద్రయ్య , పారేపల్లి వెంకన్నలు మరియు ఇంకా ఇతర నాయకులు మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకొని కాంగ్రెస్ కుటుంబంలో జాయిన్ కావడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కానుగు హుస్సేన్, గట్టికొప్పుల లక్ష్మారెడ్డి, పెండెం కాశయ్య, బండ వెంకటరెడ్డి, కొప్పుల శ్రీనివాసరెడ్డి, గుండు సైదులు, లింగం నాగయ్య, చామకూరి అనిల్, మాతంగి గోపి, మచ్చ నగేష్, మచ్చ హుస్సేన్, మేకపోతుల అఖిల్, ఉడుముల నవీన్, కొలిపాక వెంకన్న, జిట్టబోయిన నరేష్, మచ్చ శ్రీను, మన్నెం శ్రీనివాస్ రెడ్డి, కొలిపాక వీరయ్య, మచ్చ జయరాజు, పిట్ట నాగార్జున, పెండెం కాశయ్య, చామకూరి హరీష్, వేముల అంజి, పారేపల్లి శేఖర్ మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్..

మేడ్చల్, అక్షిత బ్యూరో : దుండిగల్ పురపాలక పరిది లో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని మంగళవారం దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంకర్ చౌహాన్ నాయక్, పార్టీ శ్రేణులు శంభీపూర్ కార్యాలయంలోమర్యాదపూర్వకంగా. కలిసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ నాయక్, అమర్ సింగ్,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు..



# తయారీ తేదీ, ఎక్స్పైరీ తేదీ లేకుండానే ఐస్ క్రీమ్ కప్, చాకో బార్స్ లాంటి తినుబండారాల విక్రయాలు

## అధికారుల తనిఖీలు ఎక్కడ?

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**

ఎండాకాలం రానే వచ్చింది మనకు ఎక్కువగా కనిపించేవి ఐస్ క్రీములు, చాకో బార్స్, వెనీలా కప్, లాంటి చల్ల చల్లని తినుబండారాలు ఎండ వేళ పిల్లలు పెద్దలు కోరుకునేది చల్లదనాన్ని చల్లని శీతల పానీయాలు, తినుబండారాలు మరి ఈ తినుబండారాల ఐస్ క్రీములు, చాకో బార్స్, వెనీలా కప్ విషయంలో తయారీదారులు సరియైన రీతిలో తయారు చేస్తున్నారా? లేదా వాటిని ఇష్టం వచ్చినట్టు తయారు చేసి పోతే







పోయిందిలే ఎండాకాలంలో ఎక్కువగా సేల్ అవుతాయి ఎవరూ చూడరు అన్నట్టుగా విక్రయాలు కొనసాగిస్తున్నారా? ఏదైనా ఫుడ్ ఐటమ్ తినే ఐటమ్స్ తయారు చేస్తున్నప్పుడు వాటి మీద






మ్యానుఫ్యాక్చరింగ్ డేట్, ఎక్స్పైరీ డేట్ అనేవి కచ్చితంగా ఉండాలి అనేది అందరికీ తెలిసిన విషయమే దానికి భిన్నంగా కొన్ని ఐస్ క్రీమ్ చాకో బార్ తయారు చేసే కంపెనీల వారు బాక్సుల మీద డేట్లు వెయ్యడం మర్చిపోతున్నారేమో మరి లోపల ఉండే ఐస్ క్రీమ్, కప్పులు, చాకో బార్ ప్యాకెట్స్, ఐస్ క్రీమ్స్ కప్పుల మీద తయారీ తేదీ ఎక్స్పైరీ తేదీ ఉండదు కానీ అది ఎన్ని నెలలు వాడుకోవచ్చు మాత్రం కచ్చితంగా వెయ్యాలి కానీ వెయ్యకపోవడం జరుగుతుంది ఇక్కడ వచ్చే అనుమానాలు ఏంటంటే ఎక్స్పైరీ డేటు తయారీ డేటు లేకుండా ఇన్ని నెలలు వాడుకోవచ్చు అని ఎలా కచ్చితంగా చెప్పగలరు.నల్గొండ జిల్లా మాడుగుల పల్లి మండలంలో మాడుగుల పల్లి, కుక్కడం, గ్రామాలలో బేకరీలలో,పలు గ్రామాలలో ద్విచక్ర వాహనాలపై వారి ఇష్టానుసారంగా అమ్మడం జరుగుతుందినల్గొండ, మిర్యాలగూడ , తిప్పర్తి పట్టణాలలో డిస్ట్రిబ్యూటర్స్ ఉన్నారు.తయారు చేసే కంపెనీల వారి వద్దనుండి డిస్ట్రిబ్యూటర్స్ కి, డిస్ట్రిబ్యూటర్ వద్ద నుంచి ప్రతి గ్రామానికి తిరిగి అమ్మే వ్యాపారులకు అవి చేరవేయబడుతున్నాయిడిస్ట్రిబ్యూటర్ని, అమ్మే వ్యాపారులని సంప్రదించి అడగగా కంపెనీల వారు మాకు ఎటువంటి సమాచారం ఇవ్వరు మాకు ఆ వాటి గురించి తెలియదు అని సమాధానం ఇస్తున్నారు కంపెనీల వద్దకు ఫుడ్






అండ్ సేఫ్టీ వారు తరచూ వెళ్తూనే ఉంటారని సమాధానం ఇస్తున్నారు.తయారీ తేదీ ఎక్స్పైరీ తేదీ లేకుండా తినే వాటి వలన పిల్లలకు గాని పెద్దలు కానీ ఏదైనా హాని జరిగితే దాని బాధ్యత ఎవరు వహిస్తారుఅది తయారు చేసే కంపెనీల వారా లేక తనిఖీ అధికారులదా అంటూ ప్రజలు కొనుగోలు దారులు వాపోతున్నారు.అలాగే ఫలుడా వ్యాన్లు, సొంతగా తయారు చేసే ఫ్రూట్ మిక్సర్ బాదం లాంటివి తయారు చేసే వారు కచ్చితంగా తయారీ విధానంలో రూల్స్ పాటిస్తున్నారా?తనిఖీ అధికారులు వాటిని ఎప్పుడైనా తనిఖీ చేశారా? అనే అనుమానాలు ప్రజల మధ్యలో నుండి వ్యక్తం అవుతున్నాయి.తప్పు జరిగిన తర్వాత చర్యలు తీసుకునే కంటే అది జరగక ముందే వాటిని నివారించే దిశగా అధికారులు చర్యలు తీసుకుంటారా? ఏది ఏమైనా ప్రజల, పిల్లల ప్రాణాలతో చెలగాట మాడుతున్న తయారీ తేదీ, ఎక్స్పైరీ తేదీ లేని, వాడకంలో మాత్రం ఇన్ని నెలలు వరకు వాడుకోవచ్చు అంటూ తయారుచేసిన తినుబండారాలపై పెద్దపెద్ద అక్షరాలతో ప్రింట్ చేసి తయారుచేసే కంపెనీలపై ఎటువంటి చర్యలు తీసుకొని పోతున్నారు అది అధికారులకే తెలియాలి అంటూ ప్రజలు వాపోతున్నారు.

# ఖమ్మంలో ఘనంగా ఎన్ యస్ యుఐ 54 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**


ఖమ్మం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో ఎన్ యస్ యుఐ 54 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎన్ యస్ యుఐ ప్రధాన కార్యదర్శులు షేక్ ఆసిఫ్ అలీ యండి సోహెల్ ఇరుగు నవీన్ లిఖిత్ చౌహాన్ ఆద్వర్యంలో ఖమ్మం విడియోస్ కాలనీలో గల మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా తుమ్మల యుగేధర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ కేక్ కట్ చేసి ఎన్ యస్ యుఐనాయకులకు కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తుమ్మల యుగేదర్ మాట్లాడుతూ రాజకీయాలకు తొలి మెట్టు విద్యార్థి సంఘాలు అని అన్నారు. విద్యార్థి దశలో నాయకులుగా ఎదిగి ఈ రాష్ట్రంలో దేశంలో అనేక మంది నాయకులు మహా నేతలుగా ప్రజా పాలకులుగా నిలిచారు అని అన్నారు. ఎల్లవేళలా ఎన్ యస్ యుఐ నాయకులకు అందుబాటులో ఉంటా అని ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థి నాయకులను కోరారు. స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1971 సంవత్సరంలో నెలకొల్పిన ఈ ఎన్ యస్ యుఐ ప్రపంచంలోనే అత్యంత పారదర్శకంగా ఎన్నికల ద్వారా కాలేజ్ కమిటీ నుండి జిల్లా రాష్ట్ర, జాతీయ కమిటీ ఎంపిక చేస్తారు.ఈ ఆర్గనైజేషన్ అత్యంత డెమోక్రటిక్ ఆర్గనైజేషన్ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ మలీదు వెంకటేశ్వర్లు రాపర్తి శరత్ లకవత్ సైదులు యూత్ కాంగ్రెస్ ఖమ్మం అసెంబ్లీ అద్యక్షులు కొండూరి హృదయ్ కిరణ్ ఓబీసి సెల్ టౌన్ ప్రెసిడెంట్ బాణాల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఘనంగా 12వ మహా మంత్ర నామోచ్చరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే...



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

ప్రేమతో ఎంతటి సమస్యనైనా పరిష్కరించవచ్చని ప్రపంచానికి చాటిన మహానుభావుడు శ్రీకృష్ణుడు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అన్నారు. మంగళవారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ వెంకట్రామిరెడ్డి నగర్ లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ మరియు హైదరాబాద్ ఒడిస్సా అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన 12వ మహా మంత్ర ఉచ్చరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా.ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడు కేవలం దేవుడు మాత్రమే కాదని తాను సమస్తమని అన్నారు. శ్రీకృష్ణ భగవానుడి జీవితం నేటి సమాజానికి గొప్ప సందేశాన్ని అందిస్తుందని ఎటువంటి సమస్యనైనా ప్రేమ, ఓపికలతో జయించవచ్చని ప్రపంచానికి చాటిన మహానుభావుడన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం అధ్యక్షులు కనకరాజు, సంక్షేమ సంఘం అధ్యక్షులు సతీష్ గట్టోజి, బి ఆర్ ఎస్ నాయకులు కార్తీక్ గౌడ్, రషీద్, రామకృష్ణ, తేజ, సంతోష్, రమ్మీ గౌడ్, నిహార్, హైదరాబాద్ ఒడిస్సా అసోసియేషన్ సభ్యులు రమేష్, సత్య రంజన్, మున్నా, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు..



# ఉగాది వేడుకల్లో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరంలోని స్వర్ణభారతి కళ్యాణ మండపంలో కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. పురోహితులు పంచాంగ శ్రవణం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు క్రోది నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి కుటుంబం లో సంతోషం నింపాలని వారు ఆకాంక్షించారు.

## క్రోధి నామసంవత్సర సంధర్భంగా గోపన్ పల్లి రంగనాథ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

తీపి,చేదు కలిసిందే జీవితం,కష్టం,సుఖం తెలిసిందే జీవితం.మీ జీవితంలో ఈ ఉగాది ఆనందోత్సహాల పూయిస్తుందని మనస్పూర్తిగా ఆ భగవంతుడి నీ వేడుకున్నారు. మంగళ వారం రోజు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని గచ్చిబౌలి డివిజన్ గోపన్ పల్లి శ్రీ రంగనాథ్ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో జి.హెచ్.ఎం.సి లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి,నాయకులు పల్లపు సురేందర్,రవీంద్ర దూబే,నర్సింహ,రాజు,మనేపల్లి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు..

# క్రోధీ నామ సంవత్సరం ప్రజలందరికీ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

## సీత రంజిత్ రెడ్డి, వి.జగదీశ్వర్ గౌడ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్.

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి రైతు బజార్ నందు విక్రయ కేంద్రంలో మరియు ప్రజలకు ఉగాది పచ్చడి పంపిణీ చేసి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్.జి.రంజిత్ రెడ్డి సతీమణి సీత రంజిత్ రెడ్డి మరియు .వి.పూజిత జగదీశ్వర్ గౌడ్ లుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.శ్రీ క్రోధి నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు అన్నీ శుభాలు,విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని,సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలనిసీత రంజిత్ రెడ్డి అన్నారు.కొత్త సంవత్సరంలో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ప్రజలందరికీ సుభిక్షంగా ఉండాలని,పల్లెల్లో,పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని, మన సంస్కృతీ సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.రానున్న పార్లమెంట్ ఎన్నికలో మన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు .డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు వేసి అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలను వి.జగదీశ్వర్ గౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి.వి.పూజిత జగదీశ్వర్ గౌడ్ ,జి.హెచ్.ఎం.సి లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి,నాయకులు సునీత ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,కృష్ణ యాదవ్,సత్యం గౌడ్,మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఖాజా పాషా,భారతి నగర్ డివిజన్ అధ్యక్షులు గిరి,మనోజ్,ప్రసాద్, అస్లాం,గోపాల్ నాయక్,అశోక్ గౌడ్,హనీఫ్,రాజేష్, నర్సింహ, శ్రీనివాస్,సురేందర్,శ్రీనివాస్ గౌడ్,జఫ్ఫార్,మాజీ కౌన్సిలర్ శ్రీమతి.సునీత రెడ్డి,హఫీజ్ పెట్ డివిజన్ అధ్యక్షురాలు రేణుక, బి.బ్లాక్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,మహిళలు పార్వతి,శాంత,లలిత రాణి,మల్లికా ,తన్వీర్, సంగీత, కవిత, సావిత్రి,వహీదా,నేహా ఖాన్,కానక లక్ష్మీ,విజయ,లత తదితరులు పాల్గొన్నారు..



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

సంపాదకీయం...

# రాష్ట్రాల రుణాలపై కేరళ సహేతుక పోరాటం



కేంద్ర రాష్ట్ర సంబంధాల చర్చలో ప్రభుత్వ రుణ నిర్వహణ సమస్య అంతకంతకూ ఎక్కువగా దృష్టినాకర్షిస్తున్నది. ఇటీవల కేంద్రం పదహారవ ఆర్థిక సంఘాన్ని నియమించడం ఇందుకు నేపథ్యంగా వుంది. రాష్ట్రాలు నికరంగా తీసుకునే రుణంపై కేంద్రం నిర్ణయించిన పరిమితిని సవాలు చేస్తూ కేరళ రాష్ట్రం సుప్రీం కోర్టులో కేసు వేసింది. భారత దేశంలో లోట్లు, రుణాలకు సంబంధించిన అసమాన ద్రవ్య నియమాలను ఈ తాజా పరిణామాలు గట్టిగా ముందుకు తెస్తున్నాయి. ఈ అంశాన్ని చాలా విస్తృతంగా చర్చ చేయాల్సిన అవసరముంది. ఎందుకంటే రుణం లోటు పరస్పర సంబంధాలు ఎలా వుండాలనేది ఈనాడు కేంద్ర రాష్ట్రాల ఆర్థిక సంబంధాల్లో అతి కీలకమైన ఏకైక సమస్యగా తయారైంది. కోవిడ్-19 అనంతర కాలపు ద్రవ్య వ్యూహంలో ద్రవ్యలోటు జిడిపిలో 3.5 శాతం వుండాలని భావించడమైంది. మరో 0.5 శాతం విద్యుత్ రంగ సంస్కరణలతో ముడి పెట్టారు. ప్రభుత్వ సాధారణ రుణం జిడిపిలో 60 శాతం, కేంద్ర రుణం 40 శాతంగా నిర్ణయమైంది. కేరళ ప్రభుత్వం చేయవలసిన చెల్లింపుల మొత్తం 2024-25లో రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో (జిఎస్‌డిపిలో) 36.9 శాతంగా వున్నాయని బడ్జెట్ అంచనాలు చెబుతున్నాయి. అయితే ఇది చెల్లింపుల క్రమంలో మరింత పెరిగే అవకాశం ఎంతమాత్రం లేదు. ఎందుకంటే కేరళ తీసుకున్న అప్పులలో ఎక్కువ భాగం 2025 లోగా చెల్లించే అవకాశముంటుంది. ఈ సమయంలో చూస్తే తెలంగాణ అప్పు చెల్లింపుల గడువు మరింత ఎక్కువగా వుంది. తీసుకున్న అప్పులో 39.9 శాతం మళ్లీ కొత్త అప్పుగా మార్చుకుని ఒప్పందం చేసుకోవడానికి 2063 వరకూ సమయం వుంది. అదే కేరళ విషయంలో అది 14.7 శాతంగా వుంటుంది.

### రాబడిలో స్థిరత్వం ఎలా?

రాబడిలో స్థిరత్వం అనేది ప్రభుత్వ వ్యయ ప్రణాళికకు ప్రాతిపదికగా వుంటుంది.కేరళ స్వంత పన్ను రాబడి మొత్తం రాబడిలో 48 శాతంగా వుంది. ఇక లాటరీలతో సహా పన్నేతర రాబడి 12 శాతంగా వుంది. ఇటీవలనే కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ద్రవ్య సంబంధమైన అంచనాల చిత్రం ప్రచురించారు. అలాగే 2023లో వాస్తవంగా వచ్చిన వాటినీ పొందుపర్చారు. 2023 లెక్కల ప్రకారం ద్రవ్య సంబంధమైన నిర్వహణ నైపుణ్యం (అంటే బడ్జెట్ అంచనాలలో వాస్తవ సంఖ్యలు సరిపోలడం) పన్ను ఆదాయం విషయంలో 57.23 శాతం వుంది. కానీ జిఎస్‌టి విషయంలో ఈ లెక్క 2023కు అంతకు ముందు ఏడాది కన్నా మెరుగ్గా వుంది. 54.21 నుంచి 56.30 శాతానికి పెరిగింది.ప్రభుత్వాల మధ్య ద్రవ్య లావాదేవీలలో తీవ్ర హెచ్చుతగ్గులు ఆందోళన కలిగిస్తున్నాయని కేరళ ప్రభుత్వం పేర్కొంది. ఏళ్లు గడిచేకొద్ది కేరళతో సహా కొన్ని రాష్ట్రాలకు కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నుంచి వచ్చే వాటా క్షీణిస్తున్నది. కేరళకు ఫైనాన్స్ కమిషన్ నుంచి సంక్రమించే వాటా 13వ ఫైనాన్స్ కమిషన్ నాటికి 2.341 శాతం వుంటే 14వ ఫైనాన్స్ కమిషన్‌లో 2.5 శాతానికి పెరిగింది. కానీ 15వ కమిషన్ నాటికి అది కేవలం 1.925 శాతం దగ్గరే వుండిపోయింది. 15వ ఫైనాన్స్ కమిషన్ పన్ను బదలాయింపు ఫార్ములాను ఇలా నిర్ణయించింది. జనాభా (15 శాతం), విస్తీర్ణం (15 శాతం), ఆదాయ వ్యత్యాసం (45 శాతం), జనాభా పరివర్తన (12.5 శాతం), అటవీ పర్యావరణ అంశాలు (10 శాతం), పన్ను పెంపుపై కృషి (2.5శాతం), పన్ను రాబడుల బదలాయింపు సందర్భంలో తలసరి ఆదాయంలో రాష్ట్రాల వారీ దూరం అనే అంశానికి ఫైనాన్స్ కమిషన్ ఇచ్చిన ప్రాధాన్యత అభివృద్ధి చెందుతున్న కేరళ వంటి రాష్ట్రాలకు నష్టదాయకంగా పరిణమిస్తుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ద్రవ్య బదలాయింపులో సమానతకూ సమర్థత అనే అంశాల మధ్య వివాదానికి దారితీస్తుంది. పేద రాష్ట్రాలు సంపన్న రాష్ట్రాలను అందుకునే విధంగా ఆర్థిక మేళవింపు జరగాలన్నదే కేంద్ర ఫైనాన్స్ కమిషన్ ప్రధాన చింత అయినట్టయితే వ్యత్యాసానికి లెక్కింపు వేయడం సరైందవుతుంది. ఇక్కడ జరిగింది వేరు.

### మౌలిక సదుపాయాల వృద్ధి

ఈ ఆందోళనలు ఒకవైపున వుండగా ప్రజా ఫైనాన్స్ రంగంలో డిజిటల్ మౌలిక సదుపాయాలు బలోపేతం చేయడం ద్వారాపన్ను కృషి పెంచడమనేది కీలక ప్రాధాన్యత సంతరించుకుంటుంది. అధికతర ప్రభుత్వ రుణం నిరంత రాయంగా స్థూల పెట్టుబడి కల్పనతో అనుసంధానం చేయాలి. ప్రత్యక్ష డిజిటల్ సామాజిక రంగాల్లో ఇది జరగాలి. యుద్ధాలు సంక్షోభాల సమయంలో ఆహార ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోతుంది. ఎందుకంటే సరఫరా గొలుసు విచ్ఛిన్నమవడమే దీనికి కారణమవుతుంది. ఇంధన ధరలు కూడా విపరీతమైన ఒడుదుడుకులకు గురవుతాయి. అందువల్ల ఆహార భద్రతా చర్యల కొనసాగింపు కీలకమవుతుంది. ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ద్రవ్య విధానం ముఖ్యం. గత బడ్జెట్‌లో కూడా కేరళ ప్రభుత్వం ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవడానికి మద్దతు ప్రకటించింది.రాష్ట్రం నికరమైన ఆర్థికాభివృద్ధి సాధించాలంటే దృఢమైన పర్యావరణ హితమైన విజ్ఞానాధారిత ఆర్థిక వ్యవస్థ కీలకం. బడ్జెట్‌లో సముచితమైన కేటాయింపులతో అనువర్తిత సమాచారం అనుసంధానం చేయవలసి వుంటుంది. ఫైనాన్స్ కమిషన్‌తోనూ న్యాయమైన సంప్రదింపులు జరపాల్సి వుంటుంది, దేనికి ఎంత ప్రాధాన్యతనివ్వాలనే అంశంతో సహా జరపాల్సిన ఈ సంప్రదింపుల ద్వారానే రాష్ట్రానికి ద్రవ్య బదలాయింపులు క్రమానుగతంగా పెంచుకోవడం సాధ్యమవుతుంది. పదహారవ ఫైనాన్స్ కమిషన్‌తో పున: సంప్రదింపులు ప్రారంభించవవలసి వుంటుంది. జనాభా పరివర్తన, రాష్ట్రంలోకి వెలుపలికి కొనసాగే వలసల తీరు వాతావరణ మార్పుల సంక్షోభం వంటి వాటి నిర్దిష్టమైన ప్రత్యేక సమస్యలను గమనంలో వుంచుకుని ఈ చర్చలు సాగాలి.

# అమ్మకానికి 75 లక్షల మంది బోట్ యూజర్ల డేటా



**న్యూఢిల్లీ :**

ఆడియో, యాక్సెసరీస్ బ్రాండ్ బోట్ యూజర్ల వ్యక్తిగత సమాచారం లీక్ అయ్యింది. దాదాపు 75 లక్షల మంది బోట్ వినియోగదారుల వ్యక్తిగత సమాచారాన్ని డార్క్ వెబ్‌లో అమ్మకానికి పెట్టడం ఆందోళన కలిగించే అంశం. డేటా ఉల్లంఘనతో బాధిత కస్టమర్లు ఆర్థిక మోసాలకు, ఫిషింగ్ స్కామ్స్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. వినియోగదారుల పేర్లు, చిరునామా, కాంటాక్ట్ నెంబర్లు, ఇమెయిల్ ఐడిలు, కస్టమర్ ఐడిల వంటి కీలక వివరాలు డార్క్ వెబ్‌పై హ్యాకర్లు అమ్మకానికి పెట్టారు. షాపిఫైజీయువై అనే హ్యాకర్ ఈ దుశ్చర్యకు తెగబడినట్టు భావిస్తున్నారు. డేటా ఉల్లంఘనలపై కంపెనీల నుంచి సమాచారం రాబట్టడంలో భారత్ ఇంకా వెనుకబడి ఉందని ఈ ఘటన స్పష్టం చేస్తోంది.

# షార్ప్ ఇండియా చైర్మన్‌గా సుజయ్ కరంపురి

**హైదరాబాద్ :**

ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ షార్ప్ తన ఇండియా బిజినెస్ ఛైర్మన్‌గా సుజయ్ కరంపురిని నియమించింది. ఆయన డిస్‌ప్లే వ్యాపారానికి నాయకత్వం వహిస్తారని పేర్కొంది. దేశంలో షార్ప్ బ్రాండ్ ఉనికిని మెరుగుపరుస్తారని ఆ సంస్థ ఆశాభావం వ్యక్తం చేసింది. టి వర్క్స్ సిఇఒగా, తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ ఎండిగా పని చేసిన అనుభవం కరంపురికి ఉంది.



# వాహన పరిశ్రమపై హెచ్చు వడ్డీ రేట్ల ఒత్తిడి

## చిన్న కార్లపై మరింత ప్రతికూలత ఎఫ్ఎడిఎ ఆందోళన

**న్యూఢిల్లీ :**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వరుసగా 14 మాసాల నుంచి వడ్డీ రేట్లను తగ్గించకపోవడంతో వాహన పరిశ్రమపై ఒత్తిడి నెలకొందని ఆ రంగం డీలర్లు ఆందోళన వ్యక్తం చేస్తోన్నారు. అన్ని వాహనాల రిటైల్ అమ్మకాలపై ప్రభావం పడుతోందని.. ముఖ్యంగా చిన్న, ప్రవేశ స్థాయి వాహన కొనుగోలుపై హెచ్చు వడ్డీ రేట్లు ఒత్తిడిని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం 2023-24లో 42 లక్షల ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు జరిగాయని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ (ఎఫ్ఎడిఎ) సోమవారం వెల్లడించింది. రేపోరేటు యథాతథంగా కొనసాగిం పునతో ప్రాథమిక స్థాయి వాహనాలపై ఒత్తిడి ఎక్కువగా ఉందని తెలిపింది.

ఎఫ్ఎడిఎ రిపోర్ట్ ప్రకారం.. 2023-24లో ద్విచక్ర వాహన అమ్మకాలు ఇప్పటికీ కోవిడ్ ముందు స్థాయి కంటే వెనుకబడి ఉన్నాయి. చిన్న కార్ల విభాగం అమ్మకాల్లో 3 శాతం తగ్గుదల నమోదవుతోంది. కొన్ని సంవత్సరాల క్రితంతో పోల్చితే 30 శాతం కంటే తక్కువగా ఉన్నాయి. అయినప్పటికీ మారుతి సుజుకీ ఛైర్మన్ ఆర్‌సి భార్గవ ఎప్పటిలాగే ఆశాజనకంగా ఉన్నారు. ఎంట్రీ లెవల్‌లో కస్టమర్ల ఆదాయం పెరగడంతో 2026 నాటికి చిన్న కార్లకు మరింత డిమాండ్ పెరగొచ్చని భార్గవా పేర్కొన్నారు.అధిక ద్రవ్యోల్బణానికి తోడు విత్త రేట్లలోనూ ఉపశమనం లేకపోవడంతో వినియోగదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారని ఎఫ్ఎడిఎ పేర్కొంది. రాబోయే ఎన్నికలతో పాటు, ఈ సవాళ్లు పరిశ్రమను ప్రభావితం చేస్తాయని విశ్లేషించింది. అన్ని విభాగాలలో వాహనాల అమ్మకాలపై ఒత్తిడి ఉండొచ్చు. ప్రస్తుతం 2024-25లో ఆశావాదం, సవాళ్ల మిశ్రమం మధ్య ఆటో పరిశ్రమ వృద్ధి స్థిరంగా ఉండొచ్చని ఎఫ్ఎడిఎ ప్రెసిడెంట్ మనీష్ రాజ్ సింఘానియా అంచనా వేశారు. ప్రభుత్వ వ్యయంతో పాటు అనుకూలమైన ప్రభుత్వ విధానాలు, మంచి రుతుపవనాలు ఈ సంవత్సరం డిమాండ్‌ను పెంచుతాయని ఆశిస్తున్నామన్నారు. ఉగాది పండగ సందర్భంగా ఏప్రిల్‌లో అమ్మకాలు ఆశాజనకంగా ఉండొచ్చన్నారు. ఎన్నికల ప్రకటన తర్వాత వాణిజ్య వాహనాల కొనుగోళ్లలో తాత్కాలిక తగ్గుదల కనబడిందన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

బిజినెస్..

# అదానీ టోటల్ ఎనర్జీస్‌తో ఎంజి మోటార్ ఒప్పందం



**న్యూఢిల్లీ :**

ఇవి పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి అదానీ టోటల్ ఎనర్జీస్ ఇ-మొబిలిటీ లిమిటెడ్ (ఎటిఇఎల్)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఎంజి మోటార్ ఇండియా తెలిపింది. ఇందులో భాగంగా ఎంపిక చేసిన ఎంజి డీలర్‌షిప్‌లలో ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. విలువ ఆధారిత సేవల కోసం ఛార్జింగ్ సొల్యూషన్‌లను అభివృద్ధి చేయడానికి ఉమ్మడి సహకారం మద్దతు చేయనుందని తెలిపింది.

# బేనీషా మామిడికి గిరాకీ - టన్ను రూ.2 లక్షలు..!

**చిత్తూరు :**

మామిడి పంట దిగుబడిలో చిత్తూరు జిల్లా మొదటి స్థానంలో ఉంది. టేబుల్ రకం మామిడికాయల సాగులో చిత్తూరుకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రతీ సంవత్సరం చిత్తూరు నుండి మామిడికాయలను ఎక్కువగా విదేశాలకు ఎగుమతి చేస్తారు. అయితే ఈ ఏడాది మాత్రం ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా %ొా%టేబుల్ రకం మామిడి కాయల దిగుబడి ఆశించినంత రాలేదు. కనీసం 10 శాతం పంటైనా దిగుబడి రాకపోవడంతో ఉన్న పంటకే మార్కెట్‌లో గిరాకీ పెరిగింది. కనీవినీ ఎరుగని రీతిన మార్కెట్‌లో మామిడి కాయల ధరలు కొండెక్కుతున్నాయి. ఫలరాజుగా పేరొందిన బేనీషా మామిడి పండ్లు టన్ను ప్రస్తుతం రూ.2 లక్షలు పలుకుతోంది. సామాన్యులు దీన్ని కొనలేకపోయినా సాగు చేసిన రైతులకు మాత్రం సిరులు కురిపిస్తుంది.

# శ్రీ క్రోధి ఉగాది ఘనంగా కవి సమ్మేళనం

**చేర్యాల, ఏప్రిల్ 9 అక్షిత ప్రతినిధి:**



చేర్యాల పట్టణంలోని స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయము లో చేర్యాల రచయితల సంఘం మరియు హిందుస్థాన్ మీడియా వారి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా, సంప్రదాయ బద్ధంగా కవి సమ్మేళనం నిర్వహిం చారు. పాల్గొన్న కవులు ఉగాది పండుగ ప్రాముఖ్యత, సామాజిక అంశాలు నేపథ్యంగా పద్య,వచన,గేయ కవితలు గానం చేశారు.పాల్గొన్న ప్రముఖ కవులు మంగళగిరి రామచంద్ర మూర్తి, గుళ్ళపల్లి కాంతి కృష్ణ, ఎలికట్టె ఐలయ్య, ఉప్పల ప్రభాకర్, ఇమ్మడి రామ్ రెడ్డి కవితా గానం చేశారు. మరియు మల్లావజ్జల చంద్ర శేఖరశర్మ, అడ్డగూడి ఉమాదేవి కవితా గానం చేశారు. హిందుస్థాన్ మీడియా తాడెం ప్రశాంత్ తరపున వారి ప్రతినిధులు కవులను ఘనంగా సన్మానించారు.చేర్యాలలో ప్రతి సంవత్సరం ఉగాది కవి సమ్మేళనం నిర్వహించి , సాహితీ పరిమళాలు వెదజల్లు కవులను సన్మానించి నందులకు మీడియా ప్రతినిధులకు ధన్యవాదములు తెలిపారు.

# ఆలయాల్లో ఉగాది వేడుకలు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

శ్రీక్రొధి నామ తెలుగు సంవత్సరాది, ఉగాది పండగను సాంప్రదాయబద్ధంగా మంగళవారం జరుపుకున్నారు. పట్టణంలోని పలు ఆలయాల్లో ప్రజలు పూజలు చేశారు. కొన్ని ఆలయాల్లో వేదంపండితులు పంచాంగా శ్రవణం నిర్వహించారు. ఉగాది పచ్చడి పంపిణి చేశారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ బంగారుగడ్డలో జరిగిన ఉగాది వేడుకల్లో పాల్గొన్నారు. అదేవిధంగా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బిఎల్ ఆర్ పూజలు నిర్వహించారు. అదేవిధంగా మునిసిపల్ చైర్మన్ తిరునగారు భార్గవ్, మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నల్లమోతు భాస్కరావు, తిప్పన విజయసింహారెడ్డిలు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# జమీరుద్దీన్ మృతి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామ శివారులోని సాయితేజ సాల్వంట్ మిల్లులో పని చేస్తున్న సూపర్వైజర్ ఎండి. జమీరుద్దీన్(55) పని చేస్తూ మరణించడంతో రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రోజులాగే డ్యూటీకి వచ్చి విధులు నిర్వహిస్తుండగా సోమవారం సాయంత్రం ఆకాస్మా త్తుగా అనారోగ్యానికి గురి కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్ష నిర్వహించిన వైద్యులు చనిపోయినట్టు తెలిపారు. మృత్తుడి తమ్ముడు నజీరుద్దీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మంగళవారం పోస్టుమోర్టెమ్ నిర్వహించి బంధువులకు అప్పగించారు.

## నాగు బండి వీరయ్య భద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి సామాగ్రి పంపిణి..ట్రస్టు అధ్యక్షులు ఎర్ర శ్రీనివాసరావు

**కోదాడ అక్షిత ప్రతినిధి**



నాగుబండి వీరయ్య భద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ కోదాడ వారి ఆధ్వర్యంలోశ్రీ క్రోధి నామ ఉగాది సంవత్సర సందర్భంగా ఉగాది పచ్చడి తయారీ కొరకుమామిడి కాయలు, మామిడాకులు, వేప పూత బెల్లం ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు ఎర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉగాది పచ్చడి పూజా సామాలను పంపిణీ చేస్తున్నట్టు వారు తెలిపారు
ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు యర్రా భారతమ్మ, శ్రీనివాస రావు,చంద్ర శేఖర్ ట్రస్ట్ సభ్యులు బిక్కుమల్ల నాగభూషణం, అంజనీ, జ్యోతి గాయత్రి,యాద సుధ , మల్లి, వశిష్ఠ, పాల్గొన్నారు.

# బీరప్ప ఆలయంలో ఉగాది పచ్చడ పంపిణీ

**చేర్యాల,ఏప్రిల్ 9 అక్షిత ప్రతినిధి :**



తెలుగువారి తొలి పండుగ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది సందర్భంగా,మంగళవారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఆలయాల్లో పూజలు నిర్వహించి ఉగాది పచ్చడ చేసి గ్రామస్తులకు పంచారు. మండలంలోని ఆకునూరు గ్రామంలో పెద్ద కురుమ ఇంటి నుండి పచ్చడి కుండలను తీసుకుని డోలు వాయుద్యాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి గొల్ల కురుమల ఆరాధ్యదైవం బీరప్ప- కామరతి, శ్రీ చౌడలమ్మ, అక్కమహంకాలి దేవాలయానికి చేరుకుని ఘనంగా ఉగాది పచ్చడిని గొల్ల కురుమ సభ్యులకు పంపిణీ చేశారు.

## శ్రీ వేదాంత భజన మందిరం లో పంచాంగ శ్రవణం


**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరం మంగళవారం శ్రీ సీతా రామ కల్యాణ సహిత వసంత నవరాత్రోత్సవము ఉగాది సందర్భముగా మాజీ మంత్రి,సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన మందిరం పై వేద పండితులు మంత్రమూర్తి శంకర మూర్తి ఆధ్వర్యంలో భక్తులకు పంచాంగ శ్రవణం వినిపించారు.అంతకు ముందు మందిర ప్రధాన అర్చకులు దరురి సింగారాచార్యులు ఆధ్వర్యం లో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ క్రోధి నామ సంవత్సరము లో ప్రజలు ఇబ్బందులు పడుతారని తెలిపారు.భూకంపాలు, తుఫానులు ఉంటాయి అని తెలిపారు .తక్కువ వర్ష పాతం ఉంటాదని తెలిపారు. ప్రభుత్వము లో అల్లకల్లోము గా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందిర అధ్యక్ష,కార్యదర్శులు రాచర్ల వెంకటేశ్వర రావు, నకరీకంటి రాజశేఖర్, కోశాధికారి సోమా అశోక్,బి.ఆర్. యస్.నాయకులు మొరిశెట్టి శ్రీనివాసు,ఉప్పల ఆనంద్, మునిసిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్,



# పొంచి ఉన్న తాగునీటి గండం

## డేంజర్ బెల్స్ మోగిస్తున్న నాగార్జునసాగర్, శ్రీశైలం జలాశయాలు



**నాగార్జున సాగర్ ,అక్షిత ప్రతినిధి :**

తెలుగు రాష్ట్రాల్లోని వేలాది గ్రామాలకు తాగునీటిని అందించిన నాగార్జున సాగర్ అడుగంటుతోంది. దీంతో నాగార్జునసాగర్ లో ప్రమాదకర స్థాయి డెడ్ స్టోరేజీకి నీటి నిల్వలు పడిపోతుండడంతో డేంజర్ బెల్స్ ను మోగిస్తోంది. సాగర్ కృష్ణా జలాలపై ఆధారపడిన హైదరాబాద్ జంట నగరాలు, ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు తాగునీటి గండం పొంచి ఉంది. తెలుగు రాష్ట్రాల వరప్రదాయినిగా ఉన్న నాగార్జునసాగర్ తీవ్ర వర్షాభావంతో వట్టి పోయింది. ఆశించిన స్థాయిలో వర్షాలు లేక సాగర్ నిండుకుంటోంది. దీంతో నాగార్జునసాగర్ ఆయకట్టు కింద ఖరీఫ్, రబీ సీజన్ లో ప్రభుత్వం క్రాప్ హాలిడే ప్రకటించింది. మరోవైపు వేసవి కాలం ప్రారంభం కావడంతో సాగర్ కృష్ణా జలాలపై ఆధారపడిన హైదరాబాద్ జంట నగరాలు, ఖమ్మం, ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో నీటి మంచినీటి ఎద్దడి తీవ్రమవుతోంది. డెడ్ స్టోరేజ్‌కి చేరుకున్న నీటి మట్టం. 590 అడుగుల గరిష్ట నీటి స్థాయి మట్టం కలిగిన నాగార్జునసాగర్ రిజర్వాయర్ లో ప్రస్తుతం 511 అడుగుల నీటిమట్టంతో 133.7 టీఎంసీల నీరు ఉంది. సాగర్ డెడ్ స్టోరేజ్ 510 అడుగులు 131 టీఎంసిలుగా నిర్ణయించడం జరిగింది. అయితే డెడ్ స్టోరేజ్ కి కేవలం మూడు అడుగుల దూరంలోనే ఉంది సాగర్ డ్యామ్. దీంతో నాగార్జునసాగర్‌లో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. గత ఏడాది ఇదే సమయంలో 528.30 అడుగులతో 164 టీఎంసీల నీరు ఉంది. గత ఏడాదితో పోల్చితే నాగార్జునసాగర్ రిజర్వాయర్ లో 31 టీఎంసీల నీటి లభ్యత తక్కువగా ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా నాగార్జునసాగర్ రిజర్వాయర్ లో నీటిమట్టం డెడ్ స్టోరేజ్ కి చేరుకుంటోంది.

### తాగునీటికి కటకట

నాగార్జునసాగర్ రిజర్వాయర్ నుండి హైదరాబాద్ జంట నగరాలు ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు తాగునీటి సరఫరా జరుగుతోంది. నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారా ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ ద్వారా తాగునీటిని అందిస్తున్నారు. సాగర్ రిజర్వాయర్ బ్యాక్ వాటర్ నుంచి పుట్టంగండి వద్ద ఎలిమినేటి మాధవరెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా రెండు మోటార్లతో 900 క్యూసెక్కుల నీటిని అక్కంపల్లి రిజర్వాయర్ కు పంపింగ్ చేస్తున్నారు. ఇక్కడి నుంచి జంట నగరాలకు 550 క్యూసెక్కులు, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 597 గ్రామాలకు రోజుకు 25 క్యూసెక్కుల తాగునీటిని సరఫరా చేయాల్సి వస్తోంది.ప్రస్తుతం నాగార్జునసాగర్ రిజర్వాయర్ లో నీటి లభ్యత తక్కువగా ఉండడంతో తాగునీటికి ప్రమాదం పొంచి ఉంది. సాగర్ నీటిమట్టం డెడ్ స్టోరేజ్ కి చేరువలో ఉంది. డెడ్ స్టోరేజీకి ఎగువన ఉన్న కేవలం రెండు టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ప్రస్తుతం అయితే ఏప్రిల్ నెల వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రిజర్వాయర్లలో తాగునీటికి సరిపడా నీరు ఉంది. మే, జూన్, జూలై మూడు నెలలకు తాగునీటికి కటకట ఏర్పడే పరిస్థితి ఉంది.జీరో లెవల్ నుంచి పుట్టంగండి వద్ద పంపింగ్ హైదరాబాద్ జంట నగరాలకు మంచినీటి సరఫరాను ప్రస్తుతం పుట్టంగండి ఎత్తిపోతల పథకం ద్వారా జరుగుతోంది. 510 అడుగుల డెడ్ స్టోరీకి దిగవకు నీటిమట్టం పడిపోతే పంపింగ్ కష్టమే అవుతుంది. నీటి మట్టాలు 510 అడుగుల దిగువనకు చేరినప్పుడు బ్యాక్ వాటర్ వద్ద జీరో పాయింట్ నుంచి డ్రెడ్జింగ్ ప్రక్రియతో భారీ మోటార్లతో పంపింగ్ చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మరోవైపు 1450 కోట్ల రూపాయలతో సుంకిశాల వద్ద మూడోదశ పైపు పనులు కూడా కొనసాగుతున్నాయి. మంచినీటి ఎద్దడిని నివారించేందుకు అత్యవసర పనులను చేపడుతున్నారు.మరోవైపు ఏపీ తాగునీటి అవసరాలకు ఐదు టీఎంసీల నీటిని కుడి కాలువ ద్వారా విడుదల చేస్తున్నారు. దీంతో రెండు రోజుల్లో డెడ్ స్టోరేజ్ కి చేరుకునే ప్రమాదం ఉంది. భవిష్యత్ అవసరాలకు శ్రీశైలం, జూరాల ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకునే అవకాశం కూడా లేదు. ఇప్పటికే ఆ రెండు ప్రాజెక్టులు వట్టిపోయి ఉన్నాయి. మరో మూడు నెలల పాటు తాగునీటి అవసరాలు ఎలా తీర్చుకోవాలని దానిపై అధికారులు తలలు పట్టుకుంటున్నారు. డెడ్ లెవెల్‌కు చేరువలో శ్రీశైలం జలాశయం అటు నంద్యాల జిల్లా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సాగు త్రాగునీరందించే శ్రీశైలం జలాశయం ఇప్పుడు నీటి నిల్వలు తగ్గిపోయి వెలవెలబోతుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అవసరమైన 215 టీఎంసీలకు గాను.. ఇప్పుడు మిగిలింది 34 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇక ఈ ఎండాకాల సీజన్‌లో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు తాగు నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాలసిన పరస్థితి ఏర్పడనుంది.

### శ్రీశైలం పూర్తి స్థాయి సామర్థ్యం 215 టీఎంసీలు

శ్రీశైలం జలాశయంలో గత ఏడాది ఏప్రిల్ 8 ఇదే సమయానికి 805.80 అడుగులుగా 31.9380 టీఎంసీ నీరు ఉంది. అయితే ప్రస్తుతం నీటిమట్టం 810.70 అడుగులుగా ఉంది. శ్రీశైలం జలాశయం పూర్తి స్దాయి నీటిమట్టం 885 అడుగులు. కాగా ప్రస్తుతం 809.90 అడుగులుగా ఉంది. పూర్తిస్దాయి నీటి నిల్వ సామర్ధ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 34.2438 టీఎంసీలుగా నమోదైంది. అయితే శ్రీశైలం జలాశయం ప్రస్తుతం నీరులేక అడుగంటిపోయింది.

# అల్లా దీవెనలు అందరిపై ఉండాలి

## ఇఫ్తార్ విందులో పాల్గొని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ అక్షిత ప్రతినిధి**



ఆ అల్లా దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు చేసే ఉపవాస దీక్షలు ఫలించాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని రోసమ్మ వీధిలో ముస్లిం సోదరులకు షాకీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ పాల్గొని మాట్లాడుతూ.....బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముస్లింలకు రంజాన్ తోఫా అందచేసేదని- కాంగ్రెస్ ప్రభుత్వం అటువంటి సంప్రదాయాలను పాటించకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు.గత ప్రభుత్వం మైనార్టీలకు ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేసేదని- కాంగ్రెస్ ప్రభుత్వం సాంప్రదాయాలను విస్మరించిందని ఆయన అన్నారు .సమాజానికి ఉపయోగపడే అల్లా బోధనలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలు అన్నారు. అల్లా బోధనలు సమాజానికి ఆదర్శమైనవన్న మల్లయ్య యాదవ్ సమాజం బాగుండాలని ప్రకృతి కరణించాలని ముస్లిం సోదరులు చేస్తున్న కటోర ఉపవాస దీక్షలు విజయవంత కావాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన పెద్దదిగా భావించే రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో సంతోషంగా కలిసిమెలసి జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్మికులు విభాగం నాయకులు నయీం కౌన్సిలర్లు షఫీ, ఫాతిమా కాజా, మహిళా నాయకురాలు పిట్టల భాగ్యమ్మ ముస్లిం మైనార్టీ నాయకులు, మత పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలకు శ్రేయోభిలాషులకు క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలతో

**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి:**

ఉగాది పర్వాదినం పురస్కరించుకొని మంగళవారం శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో ప్రాథ: కాలము ప్రత్యేక అభిషేకము, అలంకరణ, అర్చనలు నిర్వహించడం జరిగింది. సా.6.3 ని.లకు ఆలయ వేద పండితులు శ్రీ చంద్రకాంత్ శర్మ, భార్గవ శర్మ, ముఖ్య అర్చకులు శ్రీ శంకర్ శర్మ, అర్చకులు శ్రవణ్ కుమార్ శర్మ ద్వారా శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగ శ్రవణము చేయడం జరిగింది. భక్తులు వేలాది సంఖ్యలో ఆలయమునకు విచ్చేసి శ్రీ స్వామి వారి దర్శనం చేసుకొని, ఎశ్రవణాన్ని శ్రద్దగా ఆలకించారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాస శర్మ, ఆలయ చైర్మన్ శ్రీ నల్ల రఘుమా రెడ్డి, ధర్మకర్తలు శ్రీ మేక సురేందర్ రెడ్డి, నారగోని శ్రీనివాస్ యాదవ్, చాతిరి మధుసూదన్ సాగర్, గూడూరు మధుసూదన్ రెడ్డి, చీర తిరుమలేష్, చేగోని సురేష్ గౌడ్, గోగిరెడ్డి అంజి రెడ్డి, బిల్లకంటి కిరణ్ కుమార్, బీసుకుంట్ల సతీష్ గౌడ్, మేకల యాదగిరి, ముద్ద కళ్యాణ్ చక్రవర్తి, బబ్బూరి ఆనంద్ కుమార్ గౌడ్, శ్రీమతి సాంబరాజు శైలజ, ఎక్స్ అఫీషియో మెంబరు శ్రీ జై శంకర్ శుక్ల, ఆర్చకులు, సిబ్బంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రసాదములు, మంచినీటి సౌకర్యం కల్పించుటకు ఏర్పాట్లు చేసినారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉగాది సందర్భంగా మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యుడు జగదీష్ రెడ్డి కి ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్న బి ఆర్ఎస్ నాయకులు







www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# తమ్ముడికి అన్నయ్య ఆశీర్వాదం



ఇలవేల్పు ఆంజనేయుని సాక్షిగా అగ్ర నటుడు చిరంజీవి తన తమ్ముడైన పవన్‌కల్యాణ్‌ని ఆశీర్వదించారు. అంతేకాదు, వచ్చే నెలలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తన తమ్ముడు పవన్‌కల్యాణ్ స్థాపించిన జనసేన పార్టీకి ఐదుకోట్ల రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో అందజేశారు. హైదరాబాద్ శివార్లలోని ముచ్చింతల్‌లో నిర్విరామంగా షూటింగ్ జరుపుకుంటున్న 'విశ్వంభర' షూటింగ్ లొకేషన్ ఈ అన్నదమ్ముల కలయికకు వేదిక అయ్యింది. సోమవారం ఉదయం పది గంటలకు తన చిన్న అన్నయ్య నాగబాబుతో కలిసి 'విశ్వంభర' లొకేషన్‌కి చేరుకున్నారు పవన్‌కల్యాణ్. తన తమ్ముళ్లిద్దర్నీ ప్రేమపూర్వక ఆలింగనంతో స్వాగతం పలికారు మెగాస్టార్.



# తగినంత హారర్.. తగినంత కామెడీ..

'ఈ పాయింట్‌ని కోన వెంకట్ నాలుగేళ్ల క్రితమే చెప్పారు. ఆ టైమ్‌లో నేను బిజీ. ఫస్ట్ పార్ట్‌లో చేసిన ఇతర నటీనటులు కూడా బిజీ. అందుకే కుదర్లేదు. ఇప్పుడు నాతోపాటు అందరికీ కుదిరింది. అందుకే వేగంగా సినిమాను పూర్తి చేసేశాం.' అని చెప్పుకొచ్చింది కథానాయిక అంజలి. ఆమె ప్రధానపాత్ర పోషించిన 'గీతాంజలి మళ్లీ వచ్చింది' చిత్రం ఈ నెల 11న విడుదల కానుంది.ఈ సందర్భంగా అంజలి సోమవారం విలేకరులతో ముచ్చటించింది. 'ఫస్ట్ పార్ట్ ఎక్కడ ముగిసిందో సీక్వెల్ అక్కడ మొదలవుతుంది. ఫస్ట్‌పార్ట్ చూడని వాళ్లకు కూడా ఈ సీక్వెల్ అర్థమవుతుంది.

# హను రాఘవపూడి దర్శకత్వంలో..



తెలుగులో తొలి పాన్‌ఇండియా హీరో అనగానే ఠకీమని వచ్చే సమాధానం ప్రభాస్. అంతటి ఇమేజ్ తర్వాత ఎవరైనా జాగ్రత్తగా నింపాదిగా సినిమాలు చేసుకుంటూ ముందుకెళ్తారు. కానీ ప్రభాస్ మాత్రం గ్యాప్ ఇవ్వకుండా సినిమాలు చేస్తున్నారు. ఇప్పటికే ఓ వైపు 'కల్కి 2898', మరోవైపు 'రాజాసాబ్', ఇంకోవైపు 'సలార్ సౌర్యాంగపర్వం' సినిమాలతో బిజీగా ఉన్నారాయన. ఇవి చాలవన్నట్టు ఇప్పుడు మరో ప్రెస్టేజియస్ ప్రాజెక్ట్‌కి ఓకే చెప్పేశారు. 'సీతారామం' దర్శకుడు హను రాఘవపూడి దర్శకత్వంలో సినిమా చేయడానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేశారు ప్రభాస్. ఫిక్షనల్ పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక మైత్రీమూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, వై.రవిశంకర్ నిర్మించనున్నారు. సోమవారం వరంగల్ ఎన్‌ఐటీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న హను రాఘవపూడి ఈ ప్రాజెక్ట్ గురించి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ చేశారు. 'ప్రభాస్‌తో సినిమా చేయబోతున్నాను. చారిత్రక అంశాలను ప్రస్తావిస్తూ సాగే పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఆ సినిమా ఉంటుంది. విశాల్ చంద్రశేఖర్ ఇప్పటికే ఈ సినిమాకోసం మూడు పాటలను కంపోజ్ చేశారు.' అని తెలిపారు హను రాఘవపూడి.



# బిచ్చగాడు స్థాయి విజయాన్ని లవ్ గురు సాధిస్తుంది

'లవ్ గురు' కథ విన్నాక ఇది నా కెరీర్‌లో 'బిచ్చగాడు' తర్వాత అంత పెద్ద హిట్ అవుతుందని దర్శకుడు వినాయక్‌కు చెప్పాను. మృణాళిని మంచి నటి. ఈ సినిమాలో తన నటన మీ అందర్నీ ఆకట్టుకుంటుంది. ఈ సినిమాతో ఆమెకు నేషనల్ అవార్డ్ వస్తుందని చెప్పగలను. ఇక భరత్ మ్యూజిక్ సూపర్.' అన్నారు విజయ్ ఆంటోనీ. ఆయన కథానాయకుడిగా నటించి, నిర్మించిన చిత్రం 'లవ్ గురు'. మృణాళిని రవి కథానాయిక. వినాయక్ వైద్యనాథన్ దర్శకుడు. రంజాన్ పర్వదిన సందర్భంగా ఈ నెల 11న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన ప్రీరిలీజ్ వేడుకలో విజయ్ ఆంటోనీ మాట్లాడారు. 'ఇందులో నా పాత్ర పేరు లీల. నా కెరీర్‌లో లభించిన గొప్ప పాత్ర ఇది. హీరోతో సమానమైన ప్రాధాన్యత నా పాత్రకు ఉంటుంది. న్యాయం చేశాననే అనుకుంటున్నాను. ఈ సినిమా కోసం నన్ను యాక్టింగ్ క్లాసులకు పంపారు విజయ్ ఆంటోని.

బ్లూ శారీలో మెరిసిపోతున్న ఆషిక రంగనాథ్

# స్థానిక పరిశ్రమలలో స్థానికులకే ఉద్యోగాలు కావాలంటే సిపిఎం అభ్యర్థి యండి.జహంగీర్‌ను గెలిపించండి

## – సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు

: యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :





బీబీనగర్ మండల పరిధిలోని పరిశ్రమలలో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు కావాలంటే సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి యండి. జహంగీర్ గారి సుత్తి కొడవల నక్షత్రం గుర్తుపైన అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. మంగళవారం బీబీనగర్ మండల కేంద్రంలో సిపిఎం అభ్యర్థి యండి.జహంగీర్ ను గెలిపించాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేసినారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న ఎండి జహంగీర్ గత 35 సంవత్సరాలుగా అనేక పోరాటాలకు నాయకత్వం వహిస్తూ పనిచేస్తున్నారని ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన అనేక కూలీ ,భూమి పోరాటాలలో పాలుపంచుకున్నాడని నిర్వాసితుల సమస్యల పైన కూడా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిన దాంట్లో తన పాత్ర ఉందని తెలియజేశారు. బీబీనగర్ ప్రాంతము పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ఇంకా ప్రజల అభివృద్ధి మాత్రము జరగలేదని గ్రామాలలో అనేకమంది చదువుకున్న యువతీ యువకులు ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉన్నదని సిపిఎం అభ్యర్థి ఎండి జాంగిర్ గెలిస్తే ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇప్పించే దాంట్లో ముందు నీ పని చేస్తారని తెలియజేశారు. రాష్ట్రంలో ముఖ్యమైన వైద్య కళాశాల ఎమ్స్ ప్రారంభమై ఐదు సంవత్సరాలకు పైగా గడుస్తున్నా నేటికీ అన్ని రకాల వైద్యము అందే పరిస్థితి లేదని ఇన్వార్డు సేవలు అన్ని రకాల జబ్బులకు అందించే పరిస్థితి లేదని దీనిని అభివృద్ధి చేసే దాంట్లో కేంద్రంలోని బిజెపి స్థానిక ఎంపీ విఫలమయ్యారని విమర్శించారు. సిపిఎం గెలిస్తే ఎమ్స్ హాస్పిటల్లో అన్ని రకాల వైద్యం అందే విధంగా పార్లమెంటులో గొంతు ఎత్తి మాట్లాడి నిధులు తెచ్చేదాంట్లో ముందు ఉంటారని తెలియజేశారు. ఈ ప్రాంత సాగు తాగునీరు సమస్య పరిష్కారం కావాలన్నా మూసి జల కాలుష్యం పోవాలన్న ఒక్కసారి సిపిఎం కు ప్రజలు అవకాశం ఇవ్వాలని నర్సింహ కోరినారు.ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి, టంటం వెంకటేష్, మాజీ మండల కార్యదర్శి బండారి శ్రీరాములు, పార్టీ శాఖ సభ్యులు ఓవల్దాస్ హరికృష్ణ , మంద కిరణ్ కుమార్, మంద రామస్వామి, మందు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి.ఎమ్మెల్సీ ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు..





మేడ్చల్, అక్షిత బ్యూరో :

తెలంగాణ భవన్ లో కోద్రీ నామ సంవత్సర ఉగాది సందర్భంగా.కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చెందిన యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్ 29వ డివిజన్ అధ్యక్షులు పప్పాల భాస్కర్ మంగళవారం. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అందులో భాగంగా తెలంగాణ భవన్ లోనే మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ను మర్యాదపూర్వకంగా.కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అశోక్ పోలే శ్రీకాంత్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మిద్దుల బాల్ రెడ్డి వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో శ్రీ బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

-ముఖ్య అతిథులుగా హాజరైన డి ఎం హెచ్ ఓ డాక్టర్ మాలతి

-ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, డాక్టర్ జగదీష్ బాబు

-హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్యామ్ కుమార్ కు పలువురి శుభాకాంక్షలు

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

ఖమ్మం పట్టణం వైరా రోడ్డు లోని శ్రీ బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మంగళవారం అట్టహాసంగా ప్రారంభమైంది.ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మాలతి మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ జి శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో అధునాతన వైద్య పరికరాలతో పూర్తి చేసుకున్న హాస్పిటల్ భవనాన్ని పలువురు ప్రముఖ వైద్యులతో కలిసి డీఎంహెచ్ఓ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ మాలతి మాట్లాడుతూ డాక్టర్ జి శ్యామ్ కుమార్ తను వైద్య రంగంలో మరింతగా రాణించాలని అభిలషించారు. దినదినాభివృద్ధి చెందుతూ ప్రజల వైద్యశాలగా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఆధునిక పద్ధతిలో అధునాతన పరికరాలతో నిర్మించుకున్న హాస్పిటల్ అందరికీ చేరువ కావాలని అమె కోరారు.తొలుత హాస్పిటల్ ప్రధాన భవనాన్ని డిఎంహెచ్వో ప్రారంభించగా ఫార్మసీని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు ల్యాబ్ ను డాక్టర్ కే జగదీష్ బాబు ఐసీయూను డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ క్యాజువాలిటీని డాక్టర్ హనుమాన్ కన్సల్ టేషన్ రూమ్ ను మాజీ ఎంపీపీ లక్ష్మణ్ నాయక్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తొలుత ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన చేశారు.వేద పండితులు ఆశీర్వచనంతో డాక్టర్ జి శ్యామ్ కుమార్ కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు ఆర్క హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ రవికుమార్ ప్రముఖ క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ వీరపనేని ప్రదీప్ డాక్టర్ మోహన్ డాక్టర్ బొల్లి కొండ శ్రీనివాసరావు డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు డాక్టర్ గోపగాని సురేందర్ డాక్టర్ బావ్ సింగ్ కార్పొరేటర్లు పాకాల పార్టీ విజయనిర్మల శేషగిరి మక్బూల్ సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు సేవాలాల్ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు కిషన్ నాయక్ ఆర్ఎంపీల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు శ్రీ బాలాజీ మల్టీస్పెషల్టి హాస్పటల్ సిబ్బంది డాక్టర్ శివారెడ్డి సురేష్ స్వర్ణలత వీరన్న భావన రమణ లలిత సంతోషి వనిత నాగరాజు స్వరూప పాల్గొన్నారు.



# వేడుకగా ఖమ్మం పీఠం బిషప్ సగిలి ప్రకాష్ అభిషేక మహోత్సవం



**వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన పీఠాధిపతులు, మత గురువులు**

**వేడుకను నిర్వహించిన హైదరాబాద్ కార్డినల్ ఆర్చ్ బిషప్ పూల ఆంథోనీ, కడప బిషప్ గాలి బాలి, వరంగల్ బిషప్ డాక్టర్ ఉడుముల బాల**





**నేత్రపర్వంగా శోభాయాత్ర**

**వేడుకలకు హాజరైన వివిధ ప్రాంతాల భక్తజన సందోహం**

**కరుణగిరిలో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ**

ఖమ్మం, అక్షిత ప్రతినిధి :

ఆర్ సీఎం ఖమ్మం పీఠం బిషప్ గా సగిలి ప్రకాష్ అభిషేక మహోత్సవం మంగళవారం కరుణగిరి కేథడ్రల్ చర్చి ప్రాంగణంలో వేడుకగా జరిగింది. ఇన్చార్జి బిషప్ డాక్టర్ ఉడుముల బాల సభా నిర్వహణలో ఈ వేడుకలు భారీ భక్తజన సందోహం మధ్య వివిధ రాష్ట్రాల పీఠాధిపతులు, మత గురువులతో కన్నుల పండువగా జరిగింది. ఆర్సిఎం విశ్వ గురువు పోపు ఫ్రాన్సిస్ , కడప పీఠానికి చెందిన గురువు సగిలి ప్రకాష్ ని ఖమ్మం నూతన పీఠాధిపతిగా నియమించడంతో ఈ అభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు.ఈ అభిషేక మహోత్సవాన్ని హైదరాబాద్ అగ్ర పీఠాధిపతి కార్డినల్ ఆర్చ్ బిషప్ పూల అంథోని , సహ అభిషేక పీఠాధిపతులుగా కడప పీఠ పాలనాధికారి బిషప్ గాలి బాలి , వరంగల్ పీఠాధిపతి డాక్టర్ ఉడుముల బాల చే శ్రీ సభ నియమాలతో సంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు. ఈ వేడుక లో భారత దేశ పోపు ప్రతినిధి సెక్రటరీ కేవియన్ జాయింట్ జస్టిస్ లాటిన్ భాషలో నూతన బిషప్ ప్రమాణ పత్రాన్ని అందించారు. అనంతరం బిషప్ సగిలి ప్రకాష్ కు సకల పునీతుల ప్రార్థన ,హస్త నిక్షేపణం,కిస్మా తైల అభిషేకం, బైబిల్ గ్రంథ బహుకరణ, ఉంగరం తొడుగుట, శిరస్త్రాణం ధరింపజేయడం, పాలనా దండం అందించుట, పీఠంపై అధిష్టింపజేయడం , సన్మానోత్సవం , దివ్య పూజా ఉత్సవాన్ని సాంప్రదాయాల ప్రకారం నిష్టతో నిర్వహించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి బిషప్ సగిలి ప్రకాష్ దైవ సందేశాన్ని అందించారు. లోక రక్షకుడైన ఏసుప్రభు మార్గం అందరికీ శిరోధార్యం అని పేర్కొన్నారు. జగద్గురువు పోప్ ఫ్రాన్సిస్ తనపై ఉంచిన ఈ దైవకార్యాన్ని పునీతంగా నిర్వహిస్తామని వివరించారు. సుదూర ప్రాంతాల నుంచి ఈ వేడుకలో పాల్గొనడానికి వచ్చిన విశ్వాసులందరికీ దైవ కృప అభిషేకింపబడుతుందని బిషప్ సగిలి ప్రకాష్ తెలిపారు. అనంతరం బిషప్ సగిలి ప్రకాష్ ను గజమాల, శాలువాలతో మత గురువులు ఘనంగా సన్మానించారు.ఈ వేడుకలో హైదరాబాద్, కడప, వరంగల్, తిరుపతి, చిత్తూరు, విజయవాడ, గుంటూరు, తమిళనాడు, ఖమ్మం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ల నుంచి మత గురువులు, బ్రదర్స్, సిస్టర్స్, కన్యస్త్రీలు లతో పాటు దాదాపు 15వేల మందికి పైగా భక్తులు ఉత్సాహంతో హాజరయ్యారు.తొలుత కొత్త బస్టాండ్ నుంచి ద్విచక్ర వాహనాలతో , మేళ తాళాలతో , కోలాటం ,డప్పు నృత్యాలతో సభాస్థలి కేథడ్రాల్ చర్చ్ వరకు నిర్వహించిన నూతన బిషప్ ఆహ్వాన శోభయాత్ర నేత్రపర్వంగా జరిగింది. ఈ వేడుకలో మత గురువులు జోసెఫ్ రాజారావు, పొలేమేర జయరావు, రాయిరాల విజయ్ కుమార్, మల్లవరపు ప్రకాష్, మైపన్ పాల్, కరుణగిరి డైరెక్టర్ మాథ్యూ వరప్రసాద్ రాజు, తప్పెట శౌరి,పరసాల సుధాకర్,మేడికొండ స్లీవ్అప్ప, దామళ్ళ సురేష్, పసుపులేటి సురేష్, కనపర్తి ప్రకాష్, కొమ్ము ఆంటోనీ,జోజి రెడ్డి, మేడికొండ ఫ్రాన్సిస్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మత గురువులు పాల్గొ న్నారు. వేడుకలో గాయని గాయకులు బృందం ఆలపించిన ఆధ్యాత్మిక గేయాలు , విద్యార్థుల నృత్యాలు అందరిని ఉర్రూతలూగించాయి.



# జనగామ జిల్లా ప్రజలకు శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు...



డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి...

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా, జనగామ నియోజకవర్గం ప్రజలకు శ్రీ క్రోది నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపిన డి సి సి జనగామ జిల్లా అధ్యక్షులు, జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి.. సోమవారం రోజు గాంధీ భవన్ లో ఉగాది వేడుకలు, పంచాంగ శ్రవణం జరిగాయి, పలువురు మంత్రులు, ఎమ్మెల్సీ లు,వర్కింగ్ ప్రెసిడెంట్ లు పాల్గొన్నారు. రాహుల్ గాంధీ కి కూడా రాజయోగం ఉంది అని చెప్పిన చిలుకూరి శ్రీనివాస మూర్తి. రాష్ట్రం లో ఏ పార్టీ అయితే అధికారంలో ఉందో, దేశంలో కూడా అదే పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని పంచాంగం చెప్పిన ప్రముఖ జ్యోతిష్యులు చిలుకూరి శ్రీనివాస మూర్తి. ఈసారి దేశంలో ఇండియా కూటమికి 350 నుంచి 400 ఎంపీ స్థానాలు గెలిచే అవకాశం ఉందని, కాబట్టే రాహుల్ రాజయోగం తో ప్రధాన మంత్రి అయ్యే అవకాశం సులువుగా ఉంది, కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు అవుతుంది, అని జోష్యం చెప్పారు. గత అక్టోబర్ మాసం నుంచి సింహంలా దూసుకు పోతున్న రేవంత్ రెడ్డి,ఇంకా పలు ఆశక్తికర వ్యాఖ్యలు చేసిన పండితులు...



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073